ప్రారంభమైన మహా శివరాత్రి ఉత్సవాలు

• ధ్వజారోహణంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

అలం పుర్, ఫిబ్రవరి 25 : అలం పుర్ క్షేత్రంలో మహ శివరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ధ్వజారోహణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు. అనంతరం మహ మంగళహారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పురేందర్‌కుమార్, ఆలయ పాలక మండలి చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

ధ్వజారోహణంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

బాధితుడికి పరామర్శ

అయిజ, ఫిబ్రవరి 25 : మున్సిపాలిటీలోని తుపత్రాల గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుమ్మరి బుడ్డన్న కుమారుడు పరశురాముడిని అలంపూర్ ఎమ్మెల్యే విజ యుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పరామర్శించారు. మంగళవారం అయిజ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తుపత్రాల గ్రామానికి చేరుకుని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను కలిసి బాధితుడి ఆరోగ్యంపై ఆరా తీశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న విషయం తెలుసుకుని పరామర్శించేందుకు గ్రామానికి చేరుకున్నారు. బాధితుడు త్వరగా కోలుకుంటాడని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి

• జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 25: జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా వృత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని యువతకు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని స్కిల్ శిక్షణ కేంద్రాలు అందిస్తున్న కోర్సుల వివరాలను సేకరించి ఒక వారంలోగా నివేదిక అందజేయాలని జిల్లా ఉపాధికల్పనా అధికారిణి ప్రియాంకను ఆదేశించారు. యువత ఏఏ నైపుణ్యాలపై ఆసక్తి కలిగి ఉన్నారో గుర్తించి వారి జాబితా సిద్ధం చేయాలని డీఆర్‌డీవోను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకొని డిమాండ్ ఉన్న కోర్సులను ఎంపిక చేయాలని, సంబంధిత అన్ని శాఖలు తమ పరిధిలో ఆసక్తి ఉన్న అభ్యర్థులను గుర్తించి వారికి తగిన శిక్షణ కార్యక్రమాలను రూపొందించాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా అందించేందుకు నైపుణ్య శిక్షణ కీలకమని అందుకు అన్నిశాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు ఇతర జిల్లా అధికారులు రమేశ్‌బాబు, రామలిం గేశ్వర గౌడ్, మహేశ్, సక్రియనాయక్, సరోజ, కలీం మెప్మాఅధికారులు,ఎన్ జీవోలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేపట్టాలి

ఇటిక్యాల, ఫిబ్రవరి 25 : ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పారదర్శకంగా చేపట్టి పూర్తిచే సేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సంతోష్ మండల అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన పర్య టించి ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనుల వివరాలను ఆన్ లైన్‌లో పరి శీలించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకంలో మంజూరైన పనులకు సంబంధించి ఎస్టిమేషన్ విధానం, పనుల అమలు, చెల్లింపు వివరాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. వ్యవసాయ అనుబంధ పనులకు 60శాతంకు పైగా పనులు కేటా యించాలన్నారు. అంతకు ముందు ఆయన కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇంకుడుగుంత పనులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో నర్సింగ్‌రావు, ఎంపీడీవోలు మహ్మద్ అజర్‌మొయుద్దీన్, సయ్యద్‌ఖాన్, మిషన్ భగీరథ ఏఈలు వంశీసాగర్, రమేశ్, ఉపాధి సిబ్బంది తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

పన్నుల వసూళ్లపై నిర్లక్ష్యం వహించొద్దు

• వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 25 : జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్లాల పన్నుల వసూళ్లపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించొద్దని, వేగంగా లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని జంగిడి పురం ప్రాంతంలో మంగళవారం పర్యటించిన కలెక్టర్ మున్సిపాలిటీ సిబ్బంది టాక్స్ వసూలు చేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రాపర్టీ, నల్లాల పన్నుల వసూళ్ల వేగం పెంచాలని ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహిం చడానికి వీల్లేదని సూచించారు. బ్లాక్‌ల వారీగా పన్ను వసూల కోసం నియమించిన సిబ్బందికి పకడ్బం దీగా శిక్షణ ఇచ్చి వేగంగా పన్నులు వసూలు అయ్యేలా చూడాలి ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణా ళికాబద్ధంగా పన్నుల వసూళ్లపై పనిచేయాలన్నారు. బిల్ కలెక్టర్లు, సిబ్బంది ఉదయం 7గంటలకు పుర పాలక కార్యాలయంలో హాజరు వేసి క్షేత్రస్థాయిలో విధులకు హాజరై పన్నుల వసూలు మొదలు పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. బకాయిలు ఉన్నవారికి నోటీసులు పంపించాలని పోస్ట్ ద్వారా , డోర్ టు డోర్ వెళ్లినప్పుడు కూడా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. బల్క్ మెసేజ్‌ల ద్వారా కూడా బకాయిదారులకు చెల్లింపుపై సందేశాలను పంపించాలని సూచించారు. అదేవిధంగా అన్ని బ్లాక్‌ల్లో పన్ను వసూళ్లకి ప్రత్యేక క్యాంపులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది పని తీరును సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తూ ఉండాలని చెప్పారు. ఇక మున్సిపాలిటీ పరిధిలో నల్ల చెరువు ట్యాంక్‌బండ్ సుంద రీకరణ , అభివృద్ధి పనుల కోసం వేగంగా టెండర్లను పిలిచి గ్రౌండింగ్ స్టార్ట్ అయ్యేవిధంగా చర్యలు తీసు కోవాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జంగిడిపురం కాలనీలో ట్యాక్స్ వసూళ్ల చేస్తున్న అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మార్చి 5 నుంచి 13 వరకు రాష్ట్ర వ్యాప్త ధర్నాలు

గద్వాల, ఫిబ్రవరి 25 : సంయుక్త కిషాన్ మోర్చా జాతీయ కమిటీ పిలు పులో భాగంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మార్చి 5నుంచి 13వ తేదీవరకు జిల్లా, మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్రక న్వీనర్ జక్కుల వెంకటయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలో కిసాన్‌మోర్చా జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ జనసమితి కార్యాలయంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జక్కుల వెంకటయ్య మాట్లాడారు. కేంద్రప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను విస్మరించిందని, మూడు వ్యవసాయ చట్టాలను మళ్లీ అమలులోకి తీసుకొచ్చేం దుకు జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదాని తీసుకొచ్చిందని చెప్పారు. విద్యుత్ సవరణ బిల్లును రైతు సంఘాలతో చర్చిం చకుండా పార్లమెం టులో ప్రవేశపెట్టమని రాత పూర్వకంగా హామీ ఇచ్చి వాటిని తుంగలో తొక్కిందన్నారు. కేంద్రబడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులో కోత విధించిందని ఆరోపించారు. ఎరువుల సబ్సిడీలో తగ్గింపు చేసిందని ధరల స్థిరీకరణ నిధి పెంచలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళనలో రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాలతోపాటు ప్రజా సంఘాలు, మేధా వులు భాగస్వాములు కావాలని కోరారు. తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేయాలని పార్ల మెంట్‌లో దీనిని వ్యతి రేకించాలని కోరుతూ రాష్ట్రంలో ఉన్న ఎంపీలు, ఎమ్మె ల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో సేకరిస్తున్న భూములకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతాంగసమితి రాష్ట్రప్ర ధాన కార్యదర్శి గోపాల్‌తో వివిధ సంఘాల నాయకులు ప్రభాకర్, ఇక్బాల్‌పాషా, సత్యా రెడ్డి, ఆశన్న, మహేశ్, కృష్ణ, రేణుకా పాల్గొన్నారు.

మెనూ పాటించాలి

మల్దకల్, ఫిబ్రవరి 25 ; విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వంట ఏజెన్సీ వారు మెనూ ప్రకారం అందించాలని ఎంఈవో సురేశ్ అన్నారు. మంగళవారం ఎంఈవోతో కలిసి స్పెషల్ ఆఫీసర్ సంగీత లక్ష్మీ పాఠశాలలను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, మండలంలోని తాటికుంట, కుర్తిరావుల చెర్వు గ్రామాల్లోని జెడ్పీ పాఠశాలలను తనిఖీ చేశారు.

ప్రత్యేక వసతులు కల్పించాలి

పెబ్బేరు, ఫిబ్రవరి 25 : రాబోయే రంజాన్ ఉపవాస మాసంలో పెబ్బేరులో ముస్లింలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని ఎంఐఎం నాయకులు కోరారు. మంగళవారం వారు మున్సిపల్ కమిషనర్, ఎస్సై, విద్యుత్ ఏఈలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో విద్యుత్, తాగునీటి సర ఫరాకు అంతరాయం కల్గకుండా, శాంతిభద్రతలకు విఘాతం కల్గకుండా చర్యలు తీసు కోవాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ అఫ్రోజ్ విజ్ఞప్తి చేశారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మానవపాడు, ఫిబ్రవరి 25 : విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించాలని ఎంపీడీవో భాస్కర్ వార్డెన్‌ను ఆదేశించారు. మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మంగళవారం ఎంపీడీవో తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్ పరిసరాలను పరి శీలించారు. వంటగది, విద్యార్థులకు కేటా యించిన గదులుయ మరుగుదొడ్లను పరి శీలించారు. విద్యార్థులు రాత్రివేళ బయట తిరు గుతున్నారనే సమాచారం వచ్చిందని మరోసారి ఇలా జరగకుండా చూసుకోవాలని వార్డెన్‌ను ఆదేశించారు.

ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

అయిజ, ఫిబ్రవరి 25 : పూరి గుడి సెలు దగ్ధమై సర్వం కోల్పోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధి తులు వెంకటరమణ, వెంకటమ్మ తాసీల్దార్‌ను కోరారు. మంగళవారం పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్‌ను కలిసి బాధి తులు వినతిపత్రం అంద జేశారు. ఆదివారం రాత్రి అనుమా నాస్పదంగా మంటలు చేలగేరి, రూ.45వేల విలువ గాజులు, రూ.10వేల నగదు, వంట సామగ్రి, దుస్తులు, నిత్యావసర వస్తువులు కాలిపోయాయని, దీంతో నిరాశ్రయులయ్యామని, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పలువురు నాయకులు బాధి తులకు ఆర్థికసాయం, నిత్యావసర సరుకులను అంద జేశారు.

బాలికల రక్షణకు ప్రభుత్వం చర్యలు

అయిజ, ఫిబ్రవరి 25 : బాలికల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుం టుందని జిల్లా సఖి సెంటర్ ఇన్‌చార్జి శోభ తెలిపారు. మంగళవారం మండలంలోని ఉత్తనూర్ జెడ్పీహె చ్‌ఎస్‌లో బాలికలకు పలు అంశాలపై అవగా హన కల్పించారు. బాలికలు విద్యలో రాణించి తల్లిదండ్రులకు కీర్తి ప్రతి ష్టలు తీసుకురావాలన్నారు. బాలికలను వేధిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో జీహెచ్‌ఎం సోమశేఖర్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసాచారి, జిల్లా సాధికారిక సభ్యులు చిట్టెమ్మ, పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

అయిజ, ఫిబ్రవరి 25 : అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ఎంఈవో రాములను కోరారు. మంగళవారం అయిజ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈవోకు వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేయడంతోపాటు బస్సుల్లోనూ పరి మితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఫీజు మొత్తం చెల్లిస్తేనే హాల్ టికెట్లను ఇస్తామని విద్యార్థులను భయాందోళనకు గురి చేస్తున్నారని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, పట్టణ అధ్యక్షుడు వీరేశ్, పరు శురాముడు పాల్గొన్నారు.

డిజిటల్ అరెస్టులు మోసపూరితం

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి వి.రజిని

• సీనియర్ సివిల్ జడ్జి రజిని

పెద్దమందడి, ఫిబ్రవరి 25: అపరిచితులు వీడియో కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని చెబితే భయభ్రాంతులకు గురి కావొద్దని అసలు డిజిటల్ అరెస్టులు ఉండవని మోస పూరితమని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి రజిని అన్నారు. మంగళవారం పెద్దమందడి మండలంలో వెల్టూరు గ్రామంలోని మహాత్మా జ్యోతి బాపూలే బాలికల వెల్ఫేర్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు మొబైల్‌లో వీడియో గేమ్స్ ఆడుతూ గుర్తు తెలియని లింక్స్‌ను క్లిక్ చేయరాదని, అలా చేయడం వల్ల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకుంటారన్నారు. అదేవిధంగా సైక్రియాట్రిస్ట్ పుష్పలత మాట్లాడుతూ పరీక్షల సమయంలో పిల్లలు ఒత్తిడికి గురికాకుం డా ఉదయం వ్యాయామం చేయాలని, టైంటేబుల్‌ను తయారు చేసుకొని చదువుకోవడం వలన మంచి ఫలి తాలు సాధిస్తారన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ లార్ట్స్ ఉత్తరయ్య, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పావని, ఉపా ధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

• ఎస్పీ రావుల గిరిధర్

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 25 : మహిళలు పురు షులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బేటీ బచా వో-బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి పదేండ్లు పూర్తయిన సందర్భంగా మహిళా సాధికారత అమ్మా యిల సంర క్షణ సాధికారతపై దేశవ్యాప్తంగా వారోత్సవ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మహిళా, శిశు, దివ్యాం గుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, మహిళ పోలీస్ సిబ్బందితో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని మంగళవారం ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతి థిగా హాజరై జెండా ఊపి ప్రారం భించారు. ఈ బైక్ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం మైదానం నుంచి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న సమా జానికి అనుగుణంగా మహిళల పురోగతి కూడా ఎంతో ప్రాధాన్యం వహిస్తున్నదని, ఒక మహిళా చదువుకొని ఉంటే ఆమె తన పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఆపద పరిస్థితి వస్తే ఏ విధంగా ఎదుర్కోవాలి వాటిని ఎలా పరిష్కరిం చుకోవాలి అనే వాటిపై మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలన్నారు. మహిళలు వేధిం పులకు గురైనా, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు, డయల్ 100, సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని, బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. అనంతరం బేటి బచావో-బేటి పడావో పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐలు కృష్ణ, నరేశ్, ఎస్సైలు హరిప్రసాద్, జలంధర్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, బాలల సంర క్షణ అధికారి రాంబాబు, ఆర్టీఎస్ చైర్మన్ చెన్నమ్మా థామస్, సూపరిం టెండెంట్ అరుంధతి ఉన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

మహాసభలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 25 : రానున్న బడ్జెట్ సమా వేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటా యించి అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కిరణ్, ఉపాధ్యక్షుడు రజినికాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా 2వ మహాస భను మంగళవారం నిర్వ హించారు. ఈ సభకు ఆయన ముఖ్య అతి థిగా హాజరై ఎస్ఎఫ్ఐ పథకాన్ని జిల్లా అధ్యక్షుడు రాఘవతో కలిసి ఆవిష్కరించారు. అదేవిధంగా అమర వీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కిరణ్, ఉపాధ్యక్షుడు రజినికాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు విద్యారంగాన్ని అభివృద్ధిపర చడానికి ప్రణా ళికలు అమలు చేయాలని, నాలుగేళ్ల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలని, పెంచిన మెనూ అమలు చేయాలని, అద్దె భవనంలో నడుస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు. అదేవిధంగా నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. మహాసభలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బాల్‌రెడ్డి, మండ్ల రాజు, మహేశ్, వీరన్న, రమేశ్, మోహన్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో లైన్‌మెన్ మృతి

అయిజ రూరల్, ఫిబ్రవరి 25 : విద్యు దాఘాతంతో జూనియర్ లైన్ మెన్ మృతిచెందిన ఘటన మండలంలోని ఎక్లాస్‌పురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాసరావు కథనం ప్రకారం అయిజ పట్టణానికి చెందిన జూనియర్ లైన్ మెన్ తిరుమలేశ్ ఎక్లాస్ పురం గ్రామంలో ఎస్సీ కాల నీలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మ తులు చేస్తుండగా విద్యు దాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఏరియా దవాఖానకు తరలించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పట్టణవాసులు అంటున్నారు.

ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలి

ఆత్మకూర్‌లో ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని శివాసేనారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యేలు

అమరచింత, ఫిబ్రవరి 25: క్రీడాకారులకు నిలయంగా ఉన్న ఆత్మకూర్‌లో షటిల్ కోర్టుతోపాటు ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలని మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో కలిసి రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు షటిల్ క్రీడాకారులు వెంకటనర్సింగరావు, మణివర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆత్మకూర్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతిభ కలి గిన క్రీడాకారులు ఉన్నప్పటికీ వారికి తగిన షటిల్ కోర్టు, ఇండోర్ స్టేడియం అందుబాటులో లేక పోవడంతో నిరుత్సాహానికి గురిఅవుతున్నారన్నారు. అందుకని క్రీడాకారులను ప్రోత్స హించేం దుకు స్పోర్ట్స్ చైర్మన్ ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చొరవ తీసు కోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించినట్లుగా క్రీడాకారులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహీమ తుల్లా, తులసీరాజ్ ఉన్నారని తెలిపారు.

పంటల నమోదు పకడ్బందీగా చేపట్టాలి

• డీఏవో సక్రియా నాయక్

ఏఈవోల సమావేశంలో మాట్లాడుతున్న డీఏవో సక్రియా నాయక్

అయిజ, ఫిబ్రవరి 25 : యాసంగిలో సాగుచేసిన పంటల నమోదు కార్యక్రమాన్ని పకడ్బం దీగా చేప ట్టాలని డీఏవో సక్రియా నాయక్ ఏఈవోలను ఆదేశించారు. మంగళవారం అయిజ పట్టణంలోని రైతు వేదికలో మండల ఏఈవోలతో సమావేశం నిర్వహించారు. ఏఈవోలు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఆన్ లైన్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆన్ లైన్‌లో పంటల వివరాలు నమో దైతేనే రైతులు మద్దతు ధరకు పంటను విక్రయించేం దుకు అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయశాఖ పరంగా రైతులకు అందాల్సిన సంక్షేమ పథకాలు పక్కాగా అందించాలన్నారు. అనంతరం పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయంలోని ఎరువులను డీఏవో తనిఖీ చేసి, రికార్డులను పరి శీలించారు. ఎరు వుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత దుకా ణాల యజమానులదేనన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేదన్నారు. ఇప్పటికే అన్ని దుకా ణాలకు అవసర మైన ఎరువులను సిద్ధంగా ఉంచామని డీఏవో తెలిపారు. కార్యక్రమంలో ఏవో జనార్దన్, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సీఈవో మల్లేశ్, ఏఈవోలు పాల్గొన్నారు.

సంకెళ్లు వేసిన ట్రంప్ వద్ద నిరసన తెలుపని కేంద్రం

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర నాయకులు బాల నర్సింహ

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 25: అమెరికాలో భారతీయులకు సంకెళ్లు వేసి విమానంలో ఇండియా తరలించిన అమెరికా అధ్య క్షుడు ట్రంప్ వద్ద మోదీ ప్రభుత్వం కనీసం నిరసన కూడా తెలప లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలనర్సింహ విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ గతంలో భార తీయులను కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి ఇండియాకు తరలించిన చరిత్ర లేదన్నారు. తాము దేశభక్తులమని దేశ గౌరవాన్ని కాపాడుతామని బీజేపీ గొప్పలు చెబుతుందన్నారు. వలసదారులనే నెపంతో భారతీయులను సంకెళ్లు వేసి తరలిస్తే కనీసం ఖండిం చలేని చేతగాని ప్రభుత్వమని అన్నారు. ఇటీవల ప్రధాని మోదీ ట్రంప్‌ను కలిశారని కనీసం ఈ ప్రస్తావన కూడా ఆయన వద్ద తేలేదని విమర్శించారు. ప్రశ్నిస్తే ఆయన స్నేహి తులు అంబానీ, ఆదాని వ్యాపారాలకు అమెరికాలో ఎక్కడ చెక్ పెడతా రోనని మోదీకి భయమన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతి రేకత పెరుగుతుందన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో సీపీఐ కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తుందని, బీఆర్ఎస్ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం పరో క్షంగా బీజేపీకి అవకాశం అందిం చడ మేనన్నారు. రానున్న స్థానిక ఎన్నికలకు జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి గ్రామ మండల , జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేయాలన్నారు. పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లిలో రూ.కోటి విలువ గల ప్రభుత్వ క్రీడా ప్రాంగణం భూమిని ప్రైవేట్ వ్యక్తుల అక్రమణకు తాసీల్దారు ఆఫీస్ వద్ద ధర్నా చేసి, నిరసన తెలపడం అభినంద నీయమన్నారు. సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ వద్ద కూడా నిరసన, ధర్నా కార్యక్రమాలు చేప ట్టాలన్నారు. సీపీఐ వందేళ్ల ఆవిర్భావ దినం మార్చి 23న వనపర్తిలో ఘనంగా నిర్వ హించాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమ నేని సాంబశివరావు పాల్గొంటారన్నారు. కనీసం 500మందిని సమీకరించాలన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు చంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్,రమేశ్, మోష, శెట్టి, రవీందర్, గోపాలకృష్ణ, శ్రీహరి, కుతుబ్, భరత్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధనం కోసం పోరాడుదాం

• టీఎస్ సీపీఎస్ఈయూ రాష్ట్ర సహాయ అధ్యక్షుడు విష్ణు

గద్వాల కలెక్టరేట్ వద్ద పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగసంఘాల నాయకులు

గద్వాల, ఫిబ్రవరి 25 : పాత పెన్షన్ సాధన కోసం అందరూ పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీఎస్ సీపీఎస్ ఈయూ రాష్ట్రస హాయ అధ్యక్షుడు విష్ణు, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిటీఎన్‌జీవో జిల్లా అధ్య క్షుడు నాగార్జునగౌడ్ అనారు. తెలంగాణ సీపీఎస్ ఎంప్లా యిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం భోజన విరామ సమయంలో మార్చి 2న హైదర బాద్‌ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వ హించే భారీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూపీఎస్(యూనిఫైడ్ పెన్షన్ స్కీం)ను ఎట్టి పరిస్థితుల్లో మన రాష్ట్రంలోకి రానివ్వకుండా అడ్డుకోవడానికి మార్చి 2న ధర్నా, బహిరంగసభ నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగస్తులు తరలివచ్చి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు మన ఐక్యత,ఆవేదన తెలియ జేయాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు భీమన్న, నర్సింహ, ప్రతా ప్ రెడ్డి, మురళి, జగన్, నిషాబేగం, అర్పిత, మదన్ మోహన్, శ్రీనివాసులు భరత్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

గోపా ల్‌పేట, ఫిబ్రవరి 25: తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ..మార్చి 2న హైదరా బాద్ ఇందిరా పార్క్‌వద్ద నిర్వహించ తల పెట్టిన యూపీఎస్‌పై యుద్ధభేరి ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో, బుద్ధారం హైస్కూల్ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ఈయూ మండల కన్వీనర్ సురేశ్, తాసీల్దార్ తిల కుమార్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కవిత జిల్లా కమిటీ సభ్యులు సురేశ్, భాస్కర్, కుర్మయ్య, శేఖర్ పాల్గొన్నారు.

పదవులు అనుభవిస్తూ విమర్శలా ?

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 25: కాంగ్రెస్ పార్టీలో పదవులు, అధికారాలు అనుభవిస్తూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగ తానికి కృషి చేసిన ప్రణా ళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నా రెడ్డిపై విమర్శలు చేయడం వారి స్థాయికి తగదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, కృష్ణ విమర్శించారు. మంగళవారం చిన్నారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడిచిన పదేండ్లలో కరపత్రాలు ముద్రిం చుకొని ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బలోపేతానికి చిన్నా రెడ్డికృషి చేశారని, తమకు కాదని టికెట్ ఇతరులకు ఇచ్చిన సోనియాగాంధీ మాటను తీసివేయకుండా పార్టీ కోసం పని చేశారని గుర్తుచేశారు. సత్యాశీలారెడ్డి దంపతులు వారి గత చరిత్రను తెలుసు కొని మాట్లాడాలని కేశం పేట, శాయినిపల్లిలో చేసి మీరు చేసిన క్రషర్ పనులపై గ్రామ ప్రజలే మీ గురించి చెబుతారన్నారు. కష్టం ఒకరిది, అను భవించే వారు ఒకరని భేషర తుగా చిన్నారెడ్డికి క్షమాపణలు చెప్పాలని లేక పోతే గ్రామాల్లో కూడా తిరుగనివ్వమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లాలో బతికి ఉన్నదంటే అది చిన్నారెడ్డి చల వేనని, చర్చకు ఎక్కడైనా సిద్ధమేనని మాజీ ఎంపీపీతో నేతలు తిట్టిస్తున్నారని వారన్నారు. ఇప్ప టికైనా విమర్శలు మాని తమ విధానాలను మార్చుకొని పార్టీ అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, శాంతన్న, బాబా, శేఖర్, చీర్ల జనార్దన్, కోట్లరవి, భాస్కర్‌రావు, రాములు, లీలావతమ్మ, చిట్టెమ్మ ఉన్నారు.

చిన్నారెడ్డి స్థాయి దిగజార్చుకునే పనులు మానుకో..

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 25: క్రమశిక్షణ లేని చిన్నా రెడ్డి స్థాయి దిగ జార్చుకునే పనులు మాను కోమని ఖిల్లా ఘణ పురం మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. చిన్నారెడ్డి ఈ మధ్య మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారని, ఖిల్లాఘణపురంలో ఏర్పాటు చేసే మార్కెట్ యార్డు నిర్మాణానికి స్థల పరి శీలనకు వచ్చిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డిని తరి మికొ ట్టారని మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. స్థానిక నాయకుల అభిప్రాయం మేరకే ఎమ్మెల్యే వ్యవ హరించారని, మండలకేంద్రంలోని మరో స్థలంలో మార్కెట్ యార్డు నిర్మాణం చేప ట్టాలని నాయకులు కోరగా ఆ స్థలాన్ని కూడా పరిశీలించి నాయకులతో సమా వేశమై ఎమ్మెల్యే మాట్లాడారని వివరించారు. ఇవన్ని తెలియని చిన్నారెడ్డి నోటికి ఏది వస్తే అది మాట్లాడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. గతంలో ఖిల్లా ఘణపురం నడిబొడ్డున నిన్ను ఉరికించి కొట్టారే తప్పా మాకలాంటి పరిస్థితులు రావని ఎద్దేవా చేశారు. ప్రతినిత్యం బీఆర్ఎస్ నాయకులను వెంటేసు కొని తిరిగే నీకు కాంగ్రెస్ పద వులు అనుభవించే నైతిక హక్కులేదని వెంటనే ప్రణాళిక ఉపాధ్యక్ష హోదాకి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, సాయిచర ణ్‌రెడ్డి, కృష్ణయ్య, రామకృష్ణారెడ్డి, మండల యూత్ అధ్య క్షుడు నవీన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.